



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 166 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :166 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 20 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

### సజ్జనార్ నుంచి మరో అలర్ట్

- సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగులను వాడుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు
- ప్రభుత్వ, బ్యాంకింగ్ వెబ్‌సైట్లను పోలిన నకిలీ సైట్లతో వినియోగదారులకు వల
- వివరాలు నమోదు చేస్తే ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- యూఆర్ఎల్ సరిచూసుకోవాలని, స్పాన్సర్డ్ లింకులపై అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయాలని ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

- మిగతా 2లో



## విశాఖలో వేడుకగా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'

- విశాఖ ఆర్కే బీచ్‌లో ఘనంగా అంతర్జాతీయ సిటీ పరేడ్
- భారత దళాలతో పాటు పలు దేశాల నావికాదళాల కవాతు
- అబ్బురపరిచిన వైమానిక విన్యాసాలు, కమాండోల ప్రదర్శనలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- వివిధ దేశాల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి

2లో



# ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే



### ఏపీ బడ్జెట్‌పై జగన్ విమర్శలు

- ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళుతోందని ఘాటు వ్యాఖ్యలు
- సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024–25లో రూ. 1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ. 94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026–27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు.ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం

- మిగతా 2లో



## కాలేజీలు, స్కూళ్లకు ఏఐని అందుబాటులోకి తీసుకొస్తాం

### కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

- ఏఐ పటంలో భారత్ ను నాయకుడిగా నిటబెట్టడమే లక్ష్యమన్న అశ్విని వైష్ణవ్
- విద్యార్థులకు ఏఐ నాలెడ్జ్ ను తీసుకొస్తామని వెల్లడి
- పాఠశాలలు, కళాశాలలకు ఏఐ సాధనాలు అందుబాటులోకి తీసుకొస్తామన్న కేంద్ర మంత్రి

- మిగతా 2లో

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

### ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!



- ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు
- 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ
- కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న చంద్రబాబు

- మిగతా 2లో

## ఉచిత పథకాలతో డబ్బు వృథా.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..



- ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు అసహనం.. ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నామని మండిపాటు!
- అందరికీ ఉచిత విద్యుత్తును ప్రకటించిన స్టాలిన్ ప్రభుత్వం
- రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ఉచిత విద్యుత్ ఎలా ఇస్తారన్న సుప్రీం
- ఉచితాల వల్ల దేశ అభివృద్ధి దెబ్బతింటుందని వ్యాఖ్య


- మిగతా 2లో

# రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...

### ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం

- ఏఐ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్న జియో-రిలయన్స్
- వచ్చే ఏడేళ్లలో ఈ భారీ పెట్టుబడిని పెట్టనున్నట్లు ముకేశ్ అంబానీ వెల్లడి
- గిగావాట్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎడ్జ్ కంప్యూటింగ్‌పై ప్రధాన దృష్టి
- ఏఐ ఉద్యోగాలను సృష్టిస్తుందే తప్ప, తీసేయదని స్పష్టం చేసిన అంబానీ

- మిగతా 2లో



## బొత్స గారూ... మీకు చీజ్‌కు, నెయ్యికి తేడా తెలియదా?



- మండలిలో హెరిటేజ్‌పై వైసీపీ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి అచ్చెన్నాయుడు
- చీజ్ ప్యాకెట్లు చూపి నెయ్యి అని ప్రచారం చేస్తున్నారని బొత్సపై విమర్శలు
- హెరిటేజ్‌పై ఒక్క ఆధారమైనా చూపాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్
- అసత్య ఆరోపణలపై హెరిటేజ్ ఇప్పటికే లీగల్ నోటీసులు ఇచ్చిందని వెల్లడి
- ప్రతిష్ఠాత్మక సంస్థలపై దాడి చేయడం వైసీపీ ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనమని వ్యాఖ్య

- మిగతా 2లో

## హిందూపురంలో బాలకృష్ణ పర్యటన.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- లేపాక్షి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన బాలకృష్ణ
- మానేపల్లి నుంచి గౌరిగానిపల్లి వరకు బీటీ రోడ్డు పనులకు భూమిపూజ
- రూ.2.60 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం
- పులమతి చెరువులో హంద్రీనీవా జలాలకు జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యే





## పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!

### జగన్‌పై మంత్రి అనిత సెటైర్

- టీటీడీ నెయ్యి సరఫరాపై జగన్ ఆరోపణలకు మంత్రి అనిత కౌంటర్
- హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- సాక్షి పేపర్, భారతీ సిమెంట్ ధరలు పెరిగిన విషయాన్ని గుర్తుచేసిన అనిత
- వైవీ సుబ్బారెడ్డి హయాంలోనే నెయ్యి కల్తీ జరిగిందని తీవ్ర ఆరోపణలు
- కల్తీని వదిలేసి హెరిటేజ్‌పై బురద జల్లడమేంటని జగన్‌పై ఫైర్

- మిగతా 2లో

### తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో

# ఎదురు కాల్పులు..

## ఇద్దరు మావోయిస్టులు మృతి

- మావోయిస్టు అగ్రనాయకుల కోసం కర్రెగుట్టల్లో భద్రతా దళాల గాలింపు
- సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్
- భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు

పెన్ పవర్ డెస్క్:సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో కూంబింగ్ ను కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేవ్‌జీ, జూనియర్ క్యాడర్‌కు

- మిగతా 2లో



## చూసిందే నమ్మండి

### హెరిటేజ్ పై నారా భువనేశ్వరి ప్రత్యేక వీడియో



పెన్ పవర్ డెస్క్:హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి తమ సంస్థ నాణ్యతా

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ
### తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!

తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా అంశంలో వైసీపీ అధినేత జగన్ ఇవాళ మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు సమస్య అయిన కల్తీని పక్కనపెట్టి, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై జగన్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె, జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

**హెరిటేజ్‌కు, ఇందాపూర్‌కు సంబంధమే లేదు**

జగన్ ఆరోపిస్తున్నట్లుగా హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి యాజమాన్య సంబంధం లేదని అనిత స్పష్టం చేశారు. ఇందాపూర్ అనేది బల్క్ మార్కెటింగ్ చేసే సంస్థ అని, అది చీజ్, పన్నీర్, టెట్రాప్యాక్ పాలు వంటి ఉత్పత్తులను తయారు చేసి హెరిటేజ్ వంటి కంపెనీలకు విక్రయిస్తుందని వివరించారు. హెరిటేజ్ సంస్థ నేరుగా వినియోగదారులకు మాత్రమే నెయ్యిని విక్రయిస్తుందని, ఎన్నడూ బల్క్‌గా ట్యాంకర్ల ద్వారా ఇతర కంపెనీలకు సరఫరా చేయలేదని తెలిపారు. “హెరిటేజ్ నుంచి ఇందాపూర్‌కు నెయ్యి వెళ్లి, అక్కడి నుంచి టీటీడీకి వస్తుందని చెప్పడానికి కనీసం బుర్ర పనిచేస్తుందా?” అని ఆమె ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థ తన సిద్ధాంతాల ప్రకారం దేవాలయాలకు బల్క్‌గా సరఫరా చేయదని, ఈ విషయం చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు.

**ధరల పెరుగుదలపై చిన్న లాజిక్ మిస్సయ్యారు**

2015లో రూ.280 ఉన్న నెయ్యి ధర, 2026 నాటికి రూ.650కి ఎందుకు పెరిగిందని జగన్ ప్రశ్నించడాన్ని అనిత తప్పుబట్టారు. కాలంతో పాటు ధరలు పెరగడం సహజమని, ఈ చిన్న లాజిక్‌ను జగన్ ఎలా విస్మరించారని ఆమె ప్రశ్నించారు. “మీరు సాక్షి పేపర్ ప్రారంభించినప్పుడు దాని ధర రూ.2, ఇప్పుడు రూ.6.50. భారతీ సిమెంట్ బస్తా ధర రూ.250 నుంచి రూ.450కి పెరిగింది. 2015లో రూ.19 ఉన్న పాల ప్యాకెట్ ఇప్పుడు రూ.40కి చేరింది. పాల ధర పెరిగితే నెయ్యి ధర పెరగదా? బహుశా పాలు లేకుండానే నెయ్యి తయారుచేసే టెక్నాలజీ మీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో” అని ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కర్ణాటకలో పాల ధరలు అధికంగా ఉండటం వల్లే నందిని డైరీ టీటీడీకి రూ.700కు నెయ్యి సరఫరా చేసిందని, ఆ విషయం గురించి జగన్ ఎందుకు మాట్లాడరని నిలదీశారు.

**అసలు దొంగ మీ బాబాయే**

అసలు సమస్య అయిన నెయ్యి కల్తీ గురించి మాట్లాడకుండా, జగన్ సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అనిత ఆరోపించారు. నెయ్యి కల్తీ జగన్ ప్రభుత్వ హయాంలో, ఆయన బాబాయి వైవీ సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే జరిగిందని అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. “నెయ్యిలో రసాయనాలు కలిశాయని సిట్, ఎన్డీబీ రిపోర్టులు స్పష్టంగా తేల్చాయి. కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా అప్పటి మీ ప్రభుత్వం ఆ కంపెనీ టెండర్‌ను ఎందుకు రద్దు చేయలేదు? ఎందుకు ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టలేదు?” అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కల్తీ జరిగిందని చార్జ్‌షీట్‌లో ఉన్నా, మీ బాబాయి స్వయంగా అంగీకరించినా దాని గురించి మాట్లాడకుండా, ముక్కు ఎక్కడ ఉందంటే చుట్టూ తిప్పి చూపినట్లు హెరిటేజ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**టెండర్ నిబంధనలు మార్చిందెవరు?**

కేవలం తమకు నచ్చిన కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే జగన్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను నీరుగార్చిందని అనిత ఆరోపించారు. “ఒక చుక్క పాలు కూడా సేకరించని కంపెనీలు కూడా నెయ్యి సరఫరా చేసేలా నిబంధనలను మార్చారు. రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు తగ్గించారు. ఇవన్నీ ఎవరికోసం చేశారు? కల్తీపై చర్చకు మేము సిద్ధం. ఆధారాలు చూపించమన్నందుకే ప్రజలకు ఈ వాస్తవాలు వివరిస్తున్నాం. దమ్ముంటే కల్తీ గురించి మాట్లాడండి” అని జగన్‌కు ఆమె సవాల్ విసిరారు.

### రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో కలిసి భారీ అడుగు వేయనున్నాయి. రాబోయే ఏడేళ్లలో ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ గురువారం ప్రకటించారు. ‘ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్’లో ప్రసంగించిన ఆయన, ఈ పెట్టుబడి కేవలం లాభాల కోసం కాదని, దేశ నిర్మాణం కోసం దశాబ్దాల పాటు ఆర్థిక విలువను సృష్టించే మూలధనమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏఐ రంగంలో అతిపెద్ద సమస్య కంప్యూటింగ్ వనరుల కొరత, అధిక ఖర్చు అని అంబానీ అన్నారు. ఈ సవాలును అధిగమించేందుకు ‘జియో ఇంటెలిజెన్స్’ ద్వారా మూడు కీలక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జామ్‌నగర్‌లో గిగావాట్-స్థాయి ఏఐ-రెడీ డేటా సెంటర్ల నిర్మాణం ప్రారంభించామని, 2026 ద్వితీయార్థంలో 120 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ండోది, తమకున్న గ్రీన్ ఎనర్జీ సామర్థ్యమని, ఆంధ్రప్రదేశ్, కచ్‌లలోని సౌర విద్యుత్ ప్లాంట్ల నుంచి 10 గిగావాట్ల గ్రీన్ పవర్ సిద్ధంగా ఉందని వివరించారు. మూడోది, దేశవ్యాప్తంగా ఎడ్జ్ కంప్యూటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. దీని ద్వారా సామాన్యులకు సైతం తక్కువ ఖర్చుతో, వేగవంతమైన ఏఐ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

అన్ని భారతీయ భాషల్లో ప్రపంచస్థాయి ఏఐ సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని, ఇది సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఏఐ ఉద్యోగాలను తీసివేయదని, కొత్తగా నైపుణ్యం గల ఉద్యోగాలను సృష్టిస్తుందని అంబానీ భరోసా ఇచ్చారు. దేశంలోని స్టార్టప్‌లు, ఐఐటీలు, పరిశోధన సంస్థలతో పాటు ప్రపంచంలోని అగ్రశ్రేణి టెక్ కంపెనీలతో కలిసి పనిచేస్తామని, ఏఐ శతాబ్దానికి భారత్‌ను సహ-నిర్మాతగా నిలుపుతామని ఆయన వెల్లడించారు.

## చూసిందే నమ్మండి

- మొదటి పేజి తరువాయి

ప్రమాణా లపై వినియోగదారులకు భరోసా ఇస్తూ ‘హెరిటేజ్ ప్రామిస్’ పేరుతో ఒక వీడియోను విడుదల చేశారు. ‘చూసిందే నమ్మండి’ అనే నినాదంతో విడుదలైన ఈ వీడియోలో కంపెనీ పనితీరు, రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఆమె వివరించారు. గత 33 ఏళ్లుగా ప్రతి ఇంటికి తాజా, ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా హెరిటేజ్ పనిచేస్తోందని భువనేశ్వరి తెలిపారు. రూ.4 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన సంస్థ, నేడు రూ.4,000 కోట్ల స్థాయికి ఎదిగినా నాణ్యత విషయంలో ఎన్నడూ రాజీ పడలేదని ఆమె స్పష్టం చేశారు. వినియోగదారుల ఇంటికి చేరే ప్రతి ఉత్పత్తి 25 కఠినమైన నాణ్యతా పరీక్షలు దాటిన తర్వాతే వస్తుందని, 500 మందికి పైగా నిపుణులు ఈ ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తారని ఆమె పేర్కొన్నారు.

తొమ్మిది రాష్ట్రాల్లోని సుమారు 3 లక్షల మంది పాడి రైతులతో తమ సంస్థ కలిసి పనిచేస్తోందని భువనేశ్వరి వివరించారు. పారదర్శకత, న్యాయమైన ధర, సకాలంలో చెల్లింపులు అనే సూత్రాలతో రైతులకు సాధికారత కల్పిస్తున్నామని అన్నారు. ఈ వీడియోను పూర్తిగా చూసి, వాస్తవాలను స్వయంగా తెలుసుకోవాలని ఆమె ప్రజలను కోరారు.

# ఇది బాబు భజన..అన్నీ తప్పుడు లెక్కలే

- మొదటి పేజి తరువాయి

పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు ఏదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. “రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు... సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను” అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# విశాఖలో వేడుకగా ‘ఇంటర్నేషనల్ సిటీ పరేడ్’

‘సిటీ ఆఫ్ డెస్టినీ’ విశాఖపట్నం సాగర తీరం గురువారం సాయంత్రం అద్భుత ప్రదర్శనలకు వేదికైంది. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (×ఖీ=), మిలన్ 2026 వేడుకల్లో భాగంగా ఆర్కే బీచ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ నగర పరేడ్ కన్నుల పండువగా సాగింది. భారత నావికాదళ శక్తి సామర్థ్యాలు, వివిధ దేశాల సాంస్కృతిక వైభవానికి ఈ పరేడ్ దర్పణం పట్టింది.

ఈ భారీ పరేడ్‌లో భాగంగా తొలుత భారత నావికాదళ విమానాలు, హెలికాప్టర్లు గగనతలంలో అబ్బురపరిచే విన్యాసాలు చేశాయి. అనంతరం భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్), కోస్ట్ గార్డ్ కంటింజెంట్లు కవాతు నిర్వహించాయి. వీరితో పాటు ఫ్రాన్స్, రష్యా, వియత్నాం, థాయ్‌లాండ్, శ్రీలంక సహా పలు మిత్ర దేశాల నావికాదళ సిబ్బంది, వారి సెరిమోనియల్ బ్యాండ్‌లు ప్రదర్శనలో పాల్గొని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. నేవీ కమాండోలు ప్రదర్శించిన సాహస కృత్యాలు, డ్రోన్, లేజర్ షోలు,

చివరిలో బాణసంచా వెలుగులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వివిధ దేశాల కళాకారులు వారి సంప్రదాయ నృత్యాలతో అలరించారు. భారత నౌకాదళ శక్తిని ప్రపంచానికి చాటడంతో పాటు, మిత్ర దేశాలతో సముద్ర భద్రతలో సహకారాన్ని, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పరేడ్‌ను నిర్వహించారు. ఈ అంతర్జాతీయ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ఆర్కే బీచ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. నిర్వాహకులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

సాంకేతికత పెరిగాక ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ వంటి సెర్చ్ ఇంజిన్లను ఆశ్రయించడం సాధారణమైంది. అయితే, మనకున్న ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఫలితాల్లో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన సూచించారు.

**మోసగాళ్ల కొత్త ఎత్తుగడ ఇదే**

సైబర్ మోసగాళ్లు ఇప్పుడు ‘సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్’ (ఎస్‌ఈవో) అనే అధునాతన టెక్నిక్‌ను, పెయిడ్ ప్రకటనలను వాడుకుంటున్నారు. బ్యాంకులు, ప్రభుత్వ పోర్టల్స్, ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల పేర్లతో అచ్చుగుద్దినట్టు ఉండే నకిలీ ‘ఫిషింగ్’ వెబ్‌సైట్లను సృష్టిస్తున్నారు. వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్లు, ప్రభుత్వ పథకాలు లేదా ఇతర సేవల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ సైట్లు సెర్చ్ ఫలితాల్లో టాప్‌లో కనిపించేలా చేస్తున్నారు. వీటిపై ‘హజూశీఅంశీతీవస’ లేదా ‘ూాస’ అని చిన్న అక్షరాలతో ఉంటుంది. వాటిని గమనించకుండా నిజమైన వెబ్‌సైట్ అని భ్రమపడి క్లిక్ చేయగానే మోసం మొదలవుతుంది. వెబ్‌సైట్ ఓపెన్ అయిన వెంటనే వ్యక్తిగత వివరాలు, లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, సీవీవీ, ఓటీపీ వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని నమోదు చేయమని కోరతారు. ఆ వివరాలు వారికి చిక్కగానే క్షణాల్లో మీ బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తారు. కేవలం ఆర్థికంగా నష్టపరచడమే కాకుండా, మీ గుర్తింపు పత్రాలను దొంగిలించి ‘ఐడెంటిటీ థెఫ్ట్’కు పాల్పడే ప్రమాదం కూడా ఉంది. అంటే మీ పేరు మీద రుణాలు తీసుకోవడం లేదా ఇతర నేరాలకు పాల్పడటం వంటివి చేయవచ్చు.

**రక్షణ కవచం అప్రమత్తతే**

ఈ తరహా మోసాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.

ఏదైనా వెబ్‌సైట్‌ను సందర్శించే ముందు దాని చిరునామా (ఖ=ూ)ను క్షుణ్ణంగా పరిశీలించాలి. అసలు వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు, నకిలీ వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు చిన్న తేడాలుంటాయి.

వీలైనంత వరకు సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కన్నా, మీకు తెలిసిన అధికారిక వెబ్‌సైట్ చిరునామాను నేరుగా బ్రౌజర్ అడ్రస్ బార్‌లో టైప్ చేసి ఓపెన్ చేయడమే సురక్షితం.

సెర్చ్ ఫలితాల్లో Sponsored లేదా Ad అని కనిపించే లింకులపై క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు జాగ్రత్త అవసరం.

ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలి లేదా cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఆన్‌లైన్ ప్రపంచంలో మన అప్రమత్తతే మనకు రక్షణ కవచమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# కాలేజీలు, స్కూళ్లకు ఏఐని అందుబాటులోకి తీసుకొస్తాం

ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ భారత్ భవిష్యత్ ఏఐ ప్లాన్‌ను స్పష్టంగా వివరించారు. దేశాన్ని ప్రపంచ ఏఐ పటంలో నాయకుడిగా నిలబెట్టడమే లక్ష్యంగా పాఠశాల, కాలేజీ స్థాయి సిలబస్‌ను పూర్తిగా మారుస్తున్నామని ప్రకటించారు. విద్యార్థులకు ఏఐ నాలెడ్జ్ ను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి అన్నారు. పాఠశాలలు, కళాశాలలకు ఏఐ సాధనాలు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. విద్యార్థులు కేవలం సాంకేతికతను నేర్చుకోవడమే కాకుండా, సమస్యలకు కొత్త పరిష్కారాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. “దేశంలో ప్రతిభకు కొరత లేదు. యువత భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలు మెరుగుపరుచుకుంటే... భారత్ ప్రపంచ ఏఐ పటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది” అని అన్నారు. సెమీకండక్టర్, టెలికాం రంగాల్లో సాధించిన విజయాల తరహాలోనే ఏఐ మిషన్‌ను వేగవంతం చేస్తామని మంత్రి అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని ప్రశంసించారు.

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..
# ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. రేపు (ఫిబ్రవరి 20) ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026’లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకోనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. రేపు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో

కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.

**ఈ సాయంత్రం జైపూర్ కు!**

కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు సాయంత్రం జైపూర్ వెళ్లనున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో ఎదురు కాల్పులు.. ఇద్దరు మావోయిస్టులు మృతి

- మొదటి పేజి తరువాయి

చెందిన బెటాలియన్ ఇన్‌ఛార్జ్ కేసా సోఢీ ఈ ప్రాంతంలో ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. సుమారు రెండు వేల మంది జవాన్లు కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో రెండు రోజులుగా జల్లెడ పడుతుండగా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డాయి. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా, పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ, సీఏఎఫ్ సంయుక్త బలగాలు గత ఏడాది ఏప్రిల్ నెలలో 21 రోజుల పాటు కర్రెగుట్టలో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. అయితే అప్పుడు మావోయిస్టు పార్టీ సీనియర్ క్యాడర్ తప్పించుకుంది. వారి కోసం భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి.

# హిందూపురంలో బాలకృష్ణ పర్యటన.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గురువారం లేపాక్షి మండలంలో పర్యటించిన ఆయన, రెండు కీలకమైన బీటీ రహదారుల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే, మండలంలోని మానేపల్లి నుంచి గౌరిగానిపల్లి వరకు రూ.2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులను బాలకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ రహదారి పూర్తయితే స్థానిక గ్రామస్తులకు రవాణా కష్టాలు తీరుతాయని తెలిపారు. అనంతరం ఆయన పులమతి చెరువు వద్దకు చేరుకుని, హంద్రీనీవా జలాలకు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఇదే పర్యటనలో భాగంగా కొత్తపల్లి నుంచి నాగేపల్లి వరకు నిర్మించనున్న మరో రహదారి పనులకు కూడా బాలకృష్ణ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాలో రవాణా, సాగునీటి రంగాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా బాలకృష్ణ స్పష్టం చేశారు.

# ఉచిత పథకాలతో డబ్బు వృధా.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలు దేశ ఆర్థిక వృద్ధికి ఆటంకమవుతాయని సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్తు ఇవ్వడం కన్నా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి సారించాలని సూచించింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వ ఉచిత విద్యుత్తు ప్రకటనపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా స్పందించింది. వినియోగదారుల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అందరికీ ఉచిత విద్యుత్ అందించేలా తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో డీఎంకే ప్రభుత్వంపై దాఖలైన పిటిషన్ ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా ఉచిత విద్యుత్తును ఎలా అందిస్తారని ప్రశ్నించింది. చాలా రాష్ట్రాల్లో రెవెన్యూ లోటు పెరుగుతోందని... అయినప్పటికే ఉచిత పథకాల పంపిణీ జరుగుతోందని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ఉచిత పథకాల వల్ల దేశ అభివృద్ధికి విఘాతం కలుగుతుందని వ్యాఖ్యానించింది. సంక్షేమ పథకాల్లో భాగంగా కరెంట్ బిల్లులు చెల్లించలేని వారికి ఉచిత విద్యుత్ అందిస్తామంటే ఒక అర్థం ఉంటుందని... కానీ, మీరు ఆర్థిక స్థాయితో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతున్నారని అసహనం వ్యక్తం చేసింది. ఆహారం, విద్యుత్ ఇలా అన్నీ ఫ్రీగా ఇస్తూ... మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నామని ప్రశ్నించింది. ఎన్నికలకు ముందే రాష్ట్రాలు ఇలాంటి ఉచిత పథకాలను ఎందుకు తీసుకొస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల సమయంలో అన్నీ ఉచితంగా ఇచ్చుకుంటూ పోతే... అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా కూడా మిగలదని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# బొత్స గారూ... మీకు చీజ్‌కు, నెయ్యికి తేడా తెలియదా?

హెరిటేజ్ సంస్థపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. చీజ్ ప్యాకెట్లు చేతిలో పట్టుకుని, వాటిని నెయ్యి అని చూపిస్తూ ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, వైసీపీ నేతలకు కనీస అవగాహన ఉందా అని శాసనమండలిలో నిలదీశారు. మండలిలో వైసీపీ సభ్యుల తీరు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉందని ఆయన విమర్శించారు. ఇందాపూర్ డెయిరీకి, హెరిటేజ్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా తాను స్పష్టంగా సమాధానం ఇస్తున్నప్పటికీ, అదే అంశాన్ని పట్టుకుని సభా సమయాన్ని వృథా చేయడం దుర్మార్గమని అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యంగా మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణను ఉద్దేశించి, “చీజ్ ప్యాకెట్లను చూపిస్తూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. మీకు చీజ్‌కు, నెయ్యికి మధ్య తేడా కూడా తెలియదా?” అని ఎద్దేవా చేశారు. హెరిటేజ్‌పై అంతగా అనుమానాలు ఉంటే ఒక్కటంటే ఒక్క చిన్న ఆధారాన్నైనా సభ ముందు పెట్టాలని, లేనిపక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ అసత్య ప్రచారాలపై హెరిటేజ్ సంస్థ ఇప్పటికే వైసీపీ నేతలకు లీగల్ నోటీసులు పంపిందని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. “గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలతో పచ్చని తోటలు నరికించినట్లు, ఇప్పుడు ప్రతిష్ఠాత్మక సంస్థల ఆర్థిక మూలాలపై దాడి చేయాలని చూడటం మీ ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం” అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలను అడ్డం పెట్టుకుని భారతి సిమెంట్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న చరిత్ర వైసీపీదని, కానీ హెరిటేజ్ సంస్థ ప్రభుత్వాలతో సంబంధం లేకుండా పారదర్శకంగా వ్యాపారం చేయాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సంస్థ అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిత్యం వాయిదా తీర్మానాలతో సభను పక్కదారి పట్టించడం మానేసి, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలని, నిర్మాణాత్మక చర్చకు రావాలని వైసీపీకి ఆయన సవాల్ విసిరారు.

# ఎల్లుపల్లి నీటి ఇక్కట్లు

## పట్టించుకోని అధికారులు



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు మండలం, వెల్లుపల్లె గ్రామంలో గత ఐదు రోజులుగా ప్రజలకు నీటి ఇక్కట్లు తప్పటం లేదు. ఊరు మొత్తానికి నీటిని సరఫరా చేసే బోరు 5 రోజుల క్రితం మరమ్మతులకు వచ్చిన నేటికీ పట్టించుకొని సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు గ్రామస్తులు, పసుపోశకులు నీటి సమస్యతో పలు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని వెల్లుపల్లె గ్రామస్తులు కోరుతున్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధికి తన వాణిని వినిపించి ఎమ్మెల్యే అశోకుడు





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

అధ్యక్షా...ఆర్థిక వికాసం వైపు దృష్టి సారించి అరాచక పాలన వల్ల మన కలిగిన నష్టాన్ని పూడ్చి అద్భుతమైనటువంటి భవిష్యత్తు వైపున రాష్ట్రాన్ని తీసుకెళ్లేటువంటి పవిత్ర యజ్ఞాన్ని చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఒక మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .అధ్యక్షా దేశంలోనే అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతాల్లో ఒకటైన పశ్చిమ ప్రకాశం,లో గిద్దలూరు నియోజకవర్గశీ నుండి తాను రావడం జరిగిందని ఆరోజు హేతు పద్ధతి లేని జిల్లాల విభజన అనేటువంటి ద్వారా మా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందని అయితే ముఖ్యమంత్రి అధికారం లోకి వచ్చిన వెంటనే మా ప్రాంతంలో జరిగిన అన్యాయాన్ని గుర్తించి మాకు పశ్చిమ ప్రకాశానికి మార్కాపురం కేంద్రంగా జిల్లాలు ప్రకటించడం మా ప్రాంత ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మరి ఒక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను బడ్జెట్లో సంబంధించి నటువంటి విషయాలకు వస్తే మా ప్రాంతంలో ఉన్నటువంటి మాకు జిల్లాను ప్రకటించినత మాత్రాన మాకు సరిపోదు మా ప్రాంతంలో ఎక్కువగా మాకు దాదాపు 65 శాతం రైతాంగం వ్యవసాయశీ పై ఆధారపడి ఉంటుందని మా ప్రాంతంలో మా ప్రాంత జీవనాడైనటువంటి వెలుగొండ ప్రాజెక్ట్ ఏదైతే ఉందో ఈ వెలిగొండ ప్రాజెక్టుకు గడచిన రెండు బడ్జెట్లలో కూడా నిధులను కేటాయించడం ద్వారా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఈరోజు ఆ ప్రాంత రైతాంగానికి మేలు చేయాలనే సంకల్పము ఈ బడ్జెట్ లో కేటాయింపుల ద్వారా మాకు అర్థమవుతుందని గడిచిన వైఎస్ఆర్ ప్రభుత్వంలో వెలుగొండ ప్రాజెక్టు గురించి ఏదైతే వారు కల్లబొల్లి మాటలు చెప్పి మాకు ఒక సెట్టింగ్ చూపించి దానికి జాతికి అంకితం చేసారని, జాతికి అంకితం ఒక ప్రాజెక్టు చేయడం అంటే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి పొలాలకి నీరు అందించడం అని, ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వని ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం అంటే వెనుకబడిన ప్రాంత ప్రజలమైన మమల్ని వారు మోసగిస్తే ఈరోజు ముఖ్యమంత్రి స్పష్టమైన విధానం ద్వారా ముందుకు వెళ్లడమే కాకుండా నాలుగైదు రోజుల్లో మరల ముఖ్యమంత్రి వెలుగొండ ప్రాజెక్టును పరిశీలనకి వస్తున్నారు , నీటిపారుదల శాఖ మంత్రి కూడా గట్టి సూచనలు ఇవ్వడం ద్వారా వారు నిరంతర పర్యవేక్షణ ద్వారా వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగవంతమయాన్ని తెలియజేసుకుంటున్నాను ఏదైతే ఈ వెనుకబడిన తనాన్ని పోగొట్టాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి అలాగే మా ప్రాంతంలో వ్యవసాయంగా అభివృద్ధి చెందాలి , విద్య పరంగా అభివృద్ధి చెందాలని మా ప్రాంతంలో ఇప్పుడు ఉపముఖ్యమంత్రి మొన్నటికి వారు ఉప ముఖ్యమంత్రిగా అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆయన చేస్తున్నటువంటి విధానాలు ఒకసారి చూస్తే దాదాపు పంచాయతీరాజ్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే మనకి పవన్ కళ్యాణ్ వచ్చిన తర్వాత అక్కడ ఉన్నటువంటి సర్పంచ్ లకు,సెక్రటరీ మూడు లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చి వారిని ఒక మంచి పరిపాల నుంచి తీసుకొని పోవడమే కాకుండా జల జీవన మిషన్ ఏదైతే గడచిన ప్రభుత్వంకు 28 వేల కోట్లు అందిస్తే వాళ్లు 2 వేల కోట్లు ఖర్చుపెట్టారు ఇప్పుడు మరల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి నిధులు తీసుకురావడమే కాకుండా వెనుకబడిన ప్రాంతమైనటువంటి మా మార్కాపురం జిల్లాకి 1290 కోట్ల రూపాయలు పెట్టి నాలుగు నియోజకవర్గాలకు ప్రతి ఇంటికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈరోజు మన ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు 2023 24 లో వారు 16 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఆనాటి వైఎస్ఆర్ ప్రభుత్వం ఖర్చు చేస్తే లో కేటాయింపులు జరపడం ద్వారా మన యొక్క ప్రభుత్వ విధానం స్పష్టంగా కనబడుతుంది పరిశ్రమలు స్థాపించడం తద్వారా ఆ పరిశ్రమల ద్వారా ఉద్యోగ కల్పన ఇప్పించి తద్వారా మనకి సంపద సృష్టించి ఈ సృష్టించినటువంటి సంపదలని సంక్షేమాన్ని అందించడం జరుగుతుంది అని తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన

# ఎమ్మెల్యే ఇంటూరి

- ఏరియా వైద్యశాల స్థాయిని పెంచాలని విజ్ఞప్తి
-ఏరియా వైద్యశాల పడకల సంఖ్యను 100 నుంచి 300కు పెంచాలని కోరిన ఎమ్మెల్యే
-సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు





**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సచివాలయంలో కలిశారు. కందుకూరు లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల స్థాయిని పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2003లో చంద్రబాబు నాయుడు , ముఖ్యమంత్రి హోదాలో 100 పడకల వైద్యశాలగా మార్చిన సంగతిని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. మూడు నియోజక వర్గాలకు చెందిన రోగులు ఏరియా వైద్యశాలకు వస్తున్నారని, పెరిగిన జనాభా దృష్ట్యా... ఆసుపత్రి స్థాయిని పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పడకల సంఖ్యను 300 కు పెంచాలని కోరారు. అలాగే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న కందుకూరు ప్రాంతానికి, ప్రస్తుతం వైద్యశాలలో సదుపాయాలు సరిపోవటం లేదని, పడకలతో పాటు ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్య మంత్రికి అందించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, త్వరలోనే ఆసుపత్రి స్థాయిని పెంచేలా సహకారం అందిస్తానని నిర్ణయం ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# విద్యుత్ శాఖలో కొలువుల జాతర..

## త్వరలోనే 2,947 పోస్టుల భర్తీ?

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ వెల్లడి

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 19**



రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ప్రకటించారు. గురువారం అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ కీలక ప్రకటన చేశారు.

**ఖాళీల వివరాలు**

ఏపీఈపీడీసీఎల్ పరిధిలో మొత్తం 2,947 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి సభకు వివరించారు.

ఎనర్జీ అసిస్టెంట్లు: 581. జూనియర్ లైన్ మెన్: 1,260

అసిస్టెంట్ లైన్ మెన్: 1,084. లైన్ మెన్: 22

ప్రస్తుతం వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా 8,770 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. లోడ్ అవసరాలను బట్టి కొత్త సబ్ స్టేషన్లు, డీ.ఈ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

# అంగరంగ వైభవంగా పాతాళ నాగేశ్వరుని రధోత్సవం

## కేరళ వాయిద్యాలు, కోలాటాలు, కేరళ నృత్యాలు, గోవిందా నామస్మరణల నడుమ ఆదిదంపతుల రధోత్సవం

### రధోత్సవంలో టిడిపి నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు పట్టణంలో మహా శివరాత్రి బ్రహోత్సవాల్లో భాగంగా రాత్రి ఆదిదంపతుల రధోత్సవం అంగరంగవైభవంగా జరిగిది. గంగా, పార్వతి సమేత పాతాళ నాగేశ్వరస్వామి కళ్యాణ దంపతులను సుందరంగా అలంకరించిన రథం పై అధిష్టింపచేసి నగరోత్సహం నిర్వహించారు. ఈసందర్భంగా కేరళ డప్పు వాయిద్యాలు, కోలాటం కేరళ సంప్రదాయ నృత్యాలు భక్తులను అలరింప చేశాయి. నగరోత్సవంలో భక్తులు స్వామి వారికి వార్లు పోసి , కాయాకర్పూరం సమర్పించి మ్రొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే సోదరులు తెలుగుదేశం నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి వేదమంత్రాల నడుమ గుమ్మడికాయ తో హార్తినిచ్చి రధోత్సవం ప్రారంభించగా గోవిందా నామ స్మరణల మధ్య రథంను భక్తులు లాగి కదిలించారు. కృష్ణ కిషోర్ రెడ్డి స్వయంగా స్వామి వారి రథాన్ని లాగారు , కోలాటం, కేరళ వాయిద్యాలు, నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పట్టణంలో రహదారులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రధోత్సవం లో వేలాదిమంది భక్తులు పాల్గొని రథం పై పూలవర్షం కురిపించారు దుర్భాక అనిల్ శాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితులు వేదార్చన చేశారు స్వామి వారి అలంకరణ, మొదటిరోజు నుంచి రథోత్సవం వరకు అనిల్ శాస్త్రి ఆధ్వర్యంలో అభిషేకాది సేవలను స్వామి వారికి నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకిశోర్ రెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక భావనను పెంపొందించే పవిత్రమైన రోజు అని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు . ఇదేసందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి




ఒక్కసారిగా కేరళ డప్పు వాయిద్యాల వద్ద కుచేరుకుని భక్తుల తో మమేకమై డప్పులు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేసి ప్రజాలను మంత్రం ముగ్ధుల చేశారు. ఆయన నృత్యం చేసినంతసేపు భక్తులు నాయకులు, ముక్కునవ్రేలుసుకుని తిలకించారు. ఎప్పుడు రాజకీయాల్లో బిజీ బిజీగా ఉండే కృష్ణ కిషోర్ నృత్యం చేయటం ఆశ్చర్యాన్ని చెందిప చేసింది. ప్రజలతో మమేకమై డప్పులకు అనుగుణంగా స్టెప్పులు వేయటం అబ్బుర పర్చాయి. రధోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమం ఎంతో ఉత్సాహంతో చేశారు. హరహర మహాదేవ్ శంభో శంకర నినాదాలతో రహదారులన్నీ మార్మోగాయి.



# సింగరకొండలో ఘనంగా 71వ తిరునాళ్ళ ఏర్పాట్లు.. అధికారులతో ఆర్డీవో సమీక్ష

## మార్చి 2న జనసంద్రం కానున్న సింగరకొండ.. ఏర్పాట్లు ముమ్మరం




**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 18**

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ తిరునాళ్ళ మహోత్సవాలకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాల ఏర్పాట్లపై అద్దంకి ఇంచార్జ్ రెవెన్యూ



డివిజనల్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న ఆలయ ప్రాంగణంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమిష్టి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, స్వామి వారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**మార్చి 2న ప్రధాన ఉత్సవం.. పటిష్ట బందోబస్తు**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భారీ వాహనాలను దారి మళ్లించాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు, పోలీస్ అవుట్‌పోస్టులు, మహిళా కానిస్టేబుల్స్, మఫ్టీలో క్రైమ్ పోలీసులను నియమించి చైన్ స్నాచింగ్ వంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే తిరునాళ్ళ జరిగే మూడు రోజుల పాటు సింగరకొండ పరిసర ప్రాంతాల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనంతో సిద్ధంగా ఉండాలని ఫైర్ అధికారులకు తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిసరాలు, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అధికారులకు స్పష్టం చేశారు.

**భక్తులకు ఇబ్బందుల్లేకుండా.. పటిష్ట చర్యలు**

భక్తుల రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో ఒంగోలు, పొదిలి, దర్శి, వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేట, అద్దంకి డిపోల నుండి ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, సిబ్బందిని నియమించాలని విద్యుత్ శాఖను, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, మందులు సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిసరాలు, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫినాయిల్ చల్లించాలని పంచాయతీ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి తిరునాళ్ళను జయప్రదం చేయాలని ఆర్డీవో కోరారు.

ఈ సమావేశంలో దేవస్థానం చైర్మన్ మురళి సుధాకరరావు, ఆలయ సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి తిమ్మానాయుడు, తహశీల్దార్ శ్రీ చరణ్, ఎంపీడీవో వరూధిని, విద్యుత్ శాఖ ఈ ఈ మస్తాన్ రావు, ఆర్టీసీ డి.ఎం రామ్మోహన్ రావు, సి.ఐ సుబ్బరాజు, గ్రామ సర్పంచ్, ఆలయ పాలక మండల సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు బడ్జెట్ కేటాయింపులపై ధన్యవాదాలు తెలిపిన షేక్ మొబీన మౌలాలి

**తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్**

**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి19**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్లో హజ్ యాత్రికులకు రూ. లక్ష చొప్పున కేటాయించిన ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ షేక్ మొబీన మౌలాలి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, వీటి పట్ల ముస్లిం మైనారిటీలు సంతోషంగా ఉన్నారన్నారని మొబీన మౌలాలి అన్నారు. విశ్వాసానికి ప్రతీక అయిన హజ్హౌస్ అమరావతిలో నిర్మించాలని మోబినా మౌలాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# పన్నులు చెల్లించండి

**- పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించండి.**

**జి. అరువింద రెడ్డి గ్రామ అభివృద్ధి అధికారి.**

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**



ఇంటి పన్ను, వ్యాపార పన్ను బకాయి దారులు సత్వరమే పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామ అభివృద్ధి అధికారి జి. అరువింద రెడ్డి తెలిపారు. గురువారం పెన్ పవర్ తో అరవింద రెడ్డి మాట్లాడుతూ పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగుదలకు తోడ్పాటు ఉంటుందన్నారు. ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించక పోతే మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శన చేస్తామన్నారు. యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు అందజేస్తామని ఆమె తెలిపారు. పన్నుల వసూళ్లకు సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని గ్రామ అభివృద్ధి అధికారి జి. అరువింద రెడ్డి హెచ్చరించారు.

# పెన్నం నరసింహులును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

శీలంవారిపల్లి గ్రామానికి చెందిన పెన్నం నరసింహులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గురువారం శీలంవారిపల్లిలో నరసింహులు నివాసగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని తగుజాగర్తలు తీసుకోవాలని సూచించారు.కనిగిరి ఏరియా ప్రభుత్వ వైద్య కళాశాల సూపరిండెంట్ వెంకట సుబ్బయ్య తో ఫోన్లో మాట్లాడి డయాలసిస్ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్ రెడ్డి, కొట్టె శ్రీను,షేక్ అహమ్మద్, సైదయ్య, ముడియాల గోపి, షేక్ సత్తార్, రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**



దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసం నెల వంక కనిపించడంతో ఆరంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసం శాంతి, సహనం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీక అని డాక్టర్ ఉగ్ర పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించుకునే ఈ పవిత్ర కాలంలో సమాజంలో ఐక్యత మరింత బలపడాలని, తరావీహ్ నమాజ్, ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో నెలంతా సాగాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

# నేరాల నియంత్రణే లక్ష్యంగా నైట్ పెట్రోలింగ్

## - వెహికిల్ డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమం

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తతో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారు వివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద, కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు,



చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేఖ,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను



విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు,గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై.... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉంటే తెల్లవారు జామున వెహికిల్ డ్రైవర్లు తరచూ స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు.

# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

## - సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

మార్చి 14 న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో గల బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. గత జాతీయ లోక్ అదాలత్ లో మొదటి ఐదు స్థానాలలో ప్రకాశం జిల్లాను నిలిపిన న్యాయవాదులు అదేవిధంగా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి సహకరించారని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడిన కేసులలో, కోర్టులో కట్టిన ఫీజు తిరిగి ఇవ్వబడుతుందని, ఈ విషయం మీద కక్షిదారులకు న్యాయవాదులు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు భాస్కరరావు, అదనపు గవర్నమెంట్ న్యాయవాది బోడపాటి శివరామకృష్ణ, ఇతర సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస నాయుడు, రాజశేఖర్ రెడ్డి, దండే కృష్ణారావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# మాతృ భాషా పరిరక్షణ మనందరి బాధ్యత

**ఉషాబాల సంచిక పోస్టల్ ఆవిష్కరణ ఎంపీడీఓ రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసులు, ఇంచార్జి ఉడుముల శ్రీనివాసరెడ్డి -కథలు, కవితలు, సాహిత్యం ద్వారా భాషాభివృద్ధి సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య**



**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 19**

త్రిపురాంతకం మండలంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ శరత్ చంద్ర ఎడిటర్ ఇన్ చీఫ్, ఉషాబాల సంచిక. సారథ్యంలో ప్రముఖ రచయిత, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ జి.రాజ్ కుమార్, ఎపిఓ సుజాత, క్లస్టర్ పంచాయతీ సెక్రటరీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు, ఇంచార్జి ఉడుముల శ్రీనివాసరెడ్డి, శంకర రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు ఏడుకొండలు, పేతురు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు, స్థానిక గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్ తదితరులు చేతుల మీదగా ఉషాబాల రంగవల్లులు దిద్దుకొని శ్రీ పరాభవ నామ ఉగాదికి తొలి సంచిక విడుదల కానుందని తెలుపుతూ ఉషాబాల సంచిక పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్త నాసరయ్య మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలోని విద్యార్థిని, విద్యార్థులందరూ సృజనాత్మకంగా అలోచించి కథలు, కవితలు, సాహిత్య అంశాలను వెలికితీసి మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకురావాలని, తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీరు రాసే ప్రతి కథ, కవిత, సాహిత్య అంశాలు ఉషాబాల సంచికలో వెలువడుతాయని, ఈ పక్ష పత్రిక మీ ఇంటికి, మీ పాఠశాల, కళాశాలకు పోస్టల్ ద్వారా అందజేస్తామని, ప్రతి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల చేత కథలు రాపించి పత్రికకు పంపించవలసినదిగా తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో మహిళల సంక్షేమానికి మొండి చెయ్యి

**గంగసాని లక్ష్మి -రాష్ట్ర మహిళ విభాగం జోనల్ ప్రెసిడెంట్**

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో మహిళల సంక్షేమానికి మొండి చెయ్యి చూపారని రాష్ట్ర మహిళ విభాగం జోనల్ ప్రెసిడెంట్, పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మి విమర్శించారు. ఈ సందర్భంగా గంగసాని లక్ష్మి పెన్ పవర్ తో మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన హామీలకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. ఎన్నికలకు ముందు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తాను బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ చెప్పి ఇంటి ఇంటికి బాండ్లు పంపిణీ చేశారు. ఆ మాటలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. యాభై ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు పెన్షన్ అన్నారు. తీరా చూస్తే బడ్జెట్లో రూపాయి కేటాయించలేదు. సంక్షేమం మా ప్రాధాన్యం అని చెప్పుకున్న చంద్రబాబు ఈ ఇరవై నెలల్లో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని శాసనసభ సాక్షిగా టీడీపీ అంగీకరించిందని. మొత్తానికి బాబు చేసింది మోసం అని మెల్లగా ప్రజలకు అర్థం అవుతోందన్నారు. ఆడబిడ్డ నిధికింద ఏటా రూ.1500 ఇస్తామని హామీలిచ్చిన బాబు బడ్జెట్లో మాత్రం ఆ పథకానికి రూపాయి కేటాయించలేదు. దీంతో మహిళలను చంద్రబాబు నిండా మోసం చేశారని ఆమె ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ. 3 వేలు ఇస్తామన్న కూటమి 3వ బడ్జెట్ యువతకు నిరాశే ఎదురైందని అన్నారు. పేదల గృహ నిర్మాణంపైనా బడ్జెట్ లో నిర్లక్ష్యంప్రతీ పేదవాడికి 2 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామన్నారని.. ఈరోజుకి ఒక్క పేదకుటుంబానికి కూడా ఇంటి పట్టా ఇవ్వని ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో చేపట్టిన ఇళ్లను కూడా ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు. బడ్జెట్ లో ఇంటి స్థలాల మంజూరుపై ప్రస్తావన చేయని ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో పూర్తయిన 3 లక్షల ఇళ్లను తమ ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సర్కారు స్కూళ్లకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో నాడు నేడు పథకం కింద స్కూళ్ల పునరుద్ధరణకు రూ.7800 కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వం బడ్జెట్లో కేవలం రూ.1500 కోట్లతో సరిపెట్టారనిఆమె గుర్తుచేశారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తే నేడు కూటమి పాలనలో నిర్వీర్యం చేసే దిశగా బడ్జెట్ లో నిధుల కేటాయింపులు ఉన్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ఆరోగ్య శ్రీ బకాయిల ఊసేలేదు, అరకొర సంక్షేమ పథకాలకు కూడ నిదుల్లో కోతలే అన్నారు. అన్ని వర్గాల ప్రజలను, ఉద్యోగులను సైతం కూటమి ప్రభుత్వ బడ్జెట్ మోసం చేసిందని గంగసాని లక్ష్మి అన్నారు.

# అద్దంకి డిపోలో ఆర్టీసీ కార్మికుల గర్జన

**ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్**



**అద్దంకి(ఆర్సి ఇన్చార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 19**

అద్దంకి ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసీని పరిరక్షించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యు ఎఫ్) ఆధ్వర్యంలో కార్మికులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. ?ఈ నిరసనలో పాల్గొన్న యూనియన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ డిపోల మూసివేత ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పినకిల్ ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల పేరిట ఆర్టీసీకి చెందిన విలువైన స్థలాలను కట్టబెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. సంస్థ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల భవిష్యత్తులో సామాన్య ప్రజలకు రవాణా భారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టుల వల్ల ఉన్న సిబ్బంది పై పనిభారం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులకు రిక్రూట్‌మెంట్ నిర్వహించి, కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు. సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి, ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వెంగనగుంట గ్రామ పంచాయతీని డిడిఓ శ్రీనివాసరెడ్డి సందర్శించారు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

మండలంలోని వెంగనగుంట గ్రామ పంచాయతీని గురువారం మండల స్పెషల్ ఆఫీసర్, డిడిఓ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయ పనితీరును, పారిశుధ్య కార్యక్రమాలను ఆయన సమీక్షించారు.గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త మరియు ప్రమాదకర చెత్తలను వేర్వేరుగా సేకరించి హరిత రాయబారులకు అందించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్పై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, పాజిటివ్ ఫీడ్బ్యాక్ శాతం ప్రస్తుతం 25 శాతంగా మాత్రమే ఉన్నందున దాన్ని 100 శాతానికి చేర్చేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఎస్ డబ్ల్యూపీసీలో వర్మీ కంపోస్ట్ తయారీ కార్యక్రమాన్ని తక్షణమే ప్రారంభించాలని, గ్రామంలో రోడ్ల వెంట ఉన్న పేడ దిబ్బలను తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు. టాక్స్ మరియు నాన్టాక్స్ ఇంటి పన్నుల వసూళ్లు ప్రస్తుతం 56.19 శాతంగా మాత్రమే ఉన్నాయని, వాటిని శాతం వందకు పూర్తి చేసేలా కృషి చేయాలని చెప్పారు.హరిత రాయబారులకు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, స్వామిత్వ పథకానికి సంబంధించి మిగిలిన పనులను పూర్తి చేసి 13 నోటిఫికేషన్ ను పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

### విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు కలుగుతుంది -విద్యార్థులు ఉత్సాహం వినోదంతో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### బాల్య వివాహాల నిరోధానికి అందరి సహకారం అవసరం.






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18**

నిరంతర కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు పేర్కొన్నారు. కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాలలో బుధవారం ఆ కళాశాల లో చదువుతూ, ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందజేసేందుకు బుధవారం ఆ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నరేష్ రెడ్డి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, కొమరోలు ఎస్సై నాగరాజు, ప్రగతి కళాశాల డైరెక్టర్ ,ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి, పామూరు అక్షర విద్యాసంస్థల అధినేత బాబురావు ,కొమరోలు సర్వైట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఝాన్సీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు మాట్లాడుతూ,విద్యార్థులు ఉత్సాహం ,వినోదంతో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు .నిరంతర కృషి పట్టుదలతో చదవగలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులపై ఎన్నో ఆశలు పెట్టుకొని అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ చదివిస్తున్నారని, అందువల్ల విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కోరారు. బాల్యవివాహాల నిరోధానికి అందరి సహకారం అవసరమని అంటూ, బాలికలు చిన్న వయసులో వివాహాలు చేసుకుని కష్టనష్టాలను, ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కోవద్దని ఆయన సూచించారు. కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా తల్లిదండ్రులు సైతం తమ చిన్నారులను చిన్న వయస్సులోనే వివాహాలు చేయుటకు నిర్ణయం తీసుకుంటున్నారని, అందువల్ల బాలికలు తమ తల్లిదండ్రులకు నచ్చచెప్పి మైనర్ తీరిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాల సమాచారాన్ని సమీపంలోని మహిళా పోలీసులకు, పోలీస్ అధికారులకు, తమ కళాశాల అధ్యాపకులకు తెలియజేసి బాల్యవివాహాల నిరోధానికి సహకరించాలని ఆయన కోరారు .బాల్య వివాహాలు నిర్వహించడంలో కొమరోలు మండలం అగ్రస్థానంలో ఉన్నదని ఆయన విచారం వ్యక్తం చేశారు. పామూరు అక్షర విద్యాసంస్థల అధినేత బాబురావు మాట్లాడుతూ, విద్యార్థులు మానసిక ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు రూపొందించి సరఫరా చేసిన మూడు మోడల్ పేపర్లను సద్వినియోగం చేసుకొని పరీక్షలు తృప్తికరంగా రాయాలని తెలిపారు. ఈ ఏడాది పరీక్ష పరీక్షకు మధ్య సెలవులు వచ్చాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు పరీక్షలు రాయాలని కోరారు. ప్రకాశం జిల్లాలో పూర్తిగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతంలో ప్రైవేటు జూనియర్ కళాశాలను స్థాపించి నిర్వహిస్తూ ఉండటం సాహసోపేతమైన చర్యని అంటూ కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ప్రగతి కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల పట్ల ఎలాంటి భయాందోళన చెందవద్దని,ఇప్పటికే అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్ది పరీక్షలకు సన్నద్ధం చేసి ఉన్నారని, అందువల్ల విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో సంతృప్తికరంగా పరీక్షలు రాసి కళాశాలకు, తల్లిదండ్రులకు, గ్రామాలకు, ముఖ్యంగా వ్యక్తిగతంగా విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టేందుకు కృషి చేయాలని కోరారు .నరేష్ రెడ్డి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో కరోనా కంటే ముందు క్రమశిక్షణ ఎక్కువగా కనిపించేదని, అయితే కరోనా తరువాత విద్యార్థులు చదువుల కంటే సెల్ఫోన్లకు, ఇతర విలాసాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు కు ఇబ్బంది కలుగుతుందని ఆయన తెలిపారు .బాలికలు తమ చదువును అర్ధాంతరంగా ఆపకుండా ఉన్నత చదువులు చదివేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారి సహకారంతో విజయాలు సొంతం చేసుకోవాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో సర్వైట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఫ్యాన్సీ ప్రగతి కళాశాల అధ్యాపకులు తదితరులు ఉపన్యశిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యారంగంలో నిర్వహించిన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఆ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి సతీమణి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

## నేడు ,రేపు గుండ్రెడ్డి పల్లె గ్రామానికి విద్యుత్తు సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**



కొమరోలు మండలం తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గుండ్రెడ్డిపల్లి గ్రామానికి ఈనెల 20,21వ తేదీలలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా ఈనెల 20,,21 తేదీలలో గుండ్రెడ్డి పల్లి గ్రామంలో కొత్త లైన్లను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.ఆ కారణంగా ఆ గ్రామానికి ఈనెల 20 , 21 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని అందువల్ల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## వైభవంగా భవాని శంకర స్వామి తిరునాళ్ళు

### బండలాగు పందెంను ప్రారంభించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో శ్రీ భవానీ శంకర స్వామి తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ బండలాగు పందెంను తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని వీక్షించారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలెడుకు బాలయ్య, సర్పంచ్ కడియం శేషగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీర నారాయణ, , శ్రీపతి అల్లూరయ్య, వినుకొండ చిన్న, మహేష్, శీలం క్రిష్ణ, బుజ్జీ తదితరులు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధల మధ్య జరిగిన బండలాగు పందెం గ్రామీణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి, యువతలో ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు గ్రామ పెద్దలు, నాయకులు నిర్వాహకులు విశేషంగా కృషి చేశారు.

## ఏదైనా సాధించాలనుకున్నప్పుడు దానిపైనే దృష్టి పెట్టాలి

### విజయం దానంతట అదే వరిస్తుంది

### అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సుజితగౌడ్ కు ఘన సన్మానం

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**



గిద్దలూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవస్థానంలో ఇల్లూరి సుజిత గౌడ్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సన్మాన కార్యక్రమానికి గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మింగి నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొమర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇల్లూరి సుజిత గౌడ్ ఎంతో కష్టపడి విజయం సాధించారన్నారు. మీరు తప్పకుండా భవిష్యత్తులో మన గౌడ సంఘీయుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నూతన మార్కాపురం జిల్లాలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా గ్రూప్-1 పోస్ట్ సాధించిన మొట్టమొదటి గౌడ బిడ్డ ఇల్లూరి సుజిత గౌడ్ యని అభినందించారు. వీరు గ్రూప్ వన్ ఉద్యోగం సాధించడంలో ఎదురైన అనుభవాలను గౌడ సంఘీయులందరికీ తెలియజేయాలని సూచించారు, గౌడ సంఘం పెద్దలు డాక్టర్ జెవి నారాయణ గౌడ్, గౌడ సంఘం బీసీ సంఘాల ప్రముఖ నాయకులు కంచర్ల కోటయ్య గౌడ్ , గజ్జ నాగరాజు గౌడ్ గిద్దలూరు గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రంగనాయకులు గౌడ్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు, ఇల్లూరిసుజిత గౌడ్ తండ్రి ఇల్లూరి వెంకటేశ్వర్లు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మా కూతురు విజయం సాధించడంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నదని, ఈ కెరీర్ ని ఎంచుకోవడంలో ఏమైనా పొరపాటు చేశామా అని, ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపామని భావోద్వేగానికి లోనయ్యారు. చివరికి మా కూతురు గ్రూప్ వన్ లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ఆఫీసర్ ఉద్యోగం సాధించినందుకు చాలా గర్వకారణంగా ఉందని ఇప్పుడు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇల్లూరి సుజిత గౌడ్ మాట్లాడుతూ నా విజయంలో మా తల్లిదండ్రుల పాత్ర ప్రముఖ స్థానం అని అలాగే మా భర్త సహకారం మరువలేనిదని తెలియజేశారు. ఎవరైనా ఏదైనా సాధించాలని అనుకున్నప్పుడు దాని మీదే దృష్టి ఉంచాలని, కష్టపడి ప్రయత్నం చేస్తే తప్పక విజయం సాధిస్తారని తెలియజేశారు. భవిష్యత్తులో గౌడ సంఘీయుల అభివృద్ధి కొరకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి కంచర్ల స్వామి గుండమయ్య, కంచర్ల రంగవరప్రసాద్ గౌడ్, మింగి ప్రసాద్ గౌడ్, కంచర్ల నాగరాజుగౌడ్, గజ్జ విటల్ ,గోరా బాల రంగయ్య గౌడ్, చిలకా శ్రీనివాసులు గౌడ్, చిలకా వెంకటసుబ్బయ్య గౌడ్, గజ్జ తిరుపతయ్య గౌడ్ , ఇల్లూరి రమేష్ గౌడ్ , గాద్దుల రాజశేఖర్ గౌడ్ గజ్జ పాండు ,కంచర్ల శ్రావణ్ గౌడ్, కంచర్ల శ్యాం ప్రసాద్ గౌడ్, డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఇల్లూరి రమేష్ గౌడ్, కంచర్ల మానస, గజ్జ దుర్గాదేవి, గజ్జ లక్ష్మీదేవి, ఇల్లూరి వెంకటేశ్వర్లు గౌడ్ సతీమణి, అధిక సంఖ్యలో గౌడ సంఘీయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జరుపుకోవడానికి శ్రీ సాయిబాబా దేవస్థానం మందిరాన్ని ఉచితంగా ఇచ్చినందుకు డాక్టర్ జెవి నారాయణ కు గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం గిద్దలూరు గౌడ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉద్యాన పంటల సాగుతో రైతులకు ఆదాయం...

### జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్



**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై. గోపీచంద్ సూచించారు.యర్రగొండపాలెం ఉద్యాన అధికారి ఆది రెడ్డితో కలిసి గురువారం పుల్లలచెరువు మండలం లోని పలు గ్రామాల్లో మిరప, వంగ తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన, ప్రాంతానికి అనుకూలమైన అరటి, బొప్పాయి, వివిధ కూరగాయల పంటలతో పాటు నిమ్మ, సీతాఫలం, నేరేడు, చింత, సపోటా, రేగు వంటి తక్కువ నీటితో పండే పండ్ల తోటలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఖేతీ సంస్థ, వెలుగు పథకం ద్వారా ఎస్సి రైతులకు అందించిన షేడ్‌నెట్‌లను పరిశీలించి నిర్వహణపై సూచనలు చేశారు. వెదురు సాగుకు కొత్తగా రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు.తేనేటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగుకు కూడా ప్రోత్సాహకాలు ఉన్నాయని వెల్లడించారు.అరటి పంటలో నాణ్యత పెంపు కోసం గెలలకు తొడిగే కవర్లకు ఎకరాకు రూ.8,000 వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.మామిడి, జామ పంటలకు ఫ్రూట్ కవర్లు వినియోగిస్తే దిగుబడి మెరుగవుతుందని, వాటికీ రాయితీలు ఉన్నాయని చెప్పారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ--పంట పనులను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ యూనిట్లు, పండ్ల ఉత్పత్తుల తయారీ యూనిట్లకు 35 శాతం వరకు సబ్సిడీ, పండ్ల నిల్వ కోసం కోల్డ్‌రూమ్‌లకు కూడా 35 శాతం రాయితీ అందిస్తున్నట్లు వెల్లడించారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటల వైపు మళ్లి ఆదాయం పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యంపై కేసులు నమోదు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 19**



కొనకనమిట్ల మండలంలోని పలుగ్రామాల్లో విద్యుత్ చోరీలు,అనధికార కనెక్షన్లపై అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ చోరీకి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశారు.దర్యాప్తు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ప్రత్యేక డ్రైవ్ లో మొత్తం 33 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించి సుమారు 50 కేసులు నమోదు చేసి రూ.3,03,000 జరిమానా విధించినట్లు తెలిపారు.అనంతరం జిల్లా విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది బృందాలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.విద్యుత్ చోరీ చేయడం చట్టవిరుద్ధమని,అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.వినియోగదారులు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.ఈ తనిఖీల్లో డీఈఈ హైమావతి,ఏడి హరిబాబు,ఏఈ బ్రహ్మం సిబ్బంది పాల్గొన్నారు.

## అద్దంకిలో రోడ్డు ప్రమాదం

### రోడ్డు గ్రిల్స్‌ను ఢీకొట్టిన కారు.. ఇద్దరికి గాయాలు



**అద్దంకి(ఆర్సి ఇన్చార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 19**

అద్దంకి, సింగరకొండ రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఒక కారు ప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తున్న కారు పోలీస్ పెట్రోల్ బంక్ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న గ్రిల్స్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. కారు వేగంగా గ్రిల్స్‌ను ఢీకొట్టడంతో కారు ముందు భాగం దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ ఘటనలో కారులోని ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గమనించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి, క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అద్దంకిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

### - సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 19**



మార్చి 14 న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో గల బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. గత జాతీయ లోక్ అదాలత్ లో మొదటి ఐదు స్థానాలలో ప్రకాశం జిల్లాను నిలిపిన న్యాయవాదులు అదేవిధంగా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి సహకరించారని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడిన కేసులలో, కోర్టులో కట్టిన ఫీజు తిరిగి ఇవ్వబడుతుందని, ఈ విషయం మీద కక్షిదారులకు న్యాయవాదులు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు భాస్కరరావు, అదనపు గవర్నమెంట్ న్యాయవాది బోడపాటి శివరామకృష్ణ, ఇతర సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస నాయుడు, రాజశేఖర్ రెడ్డి, దండే కృష్ణారావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

### వై.వి.సాయి కిరణ్. పట్టణ ఉప సర్పంచ్

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**



నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, పవిత్ర ఖురాన్ పఠనంతో ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలతో గడిపే ముస్లిం సోదర, సోదరీమణులకు పట్టణ ఉప సర్పంచ్ వై.వి.సాయి కిరణ్ పవిత్ర రంజాన్ మాస ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర నెల మీ అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, ఐక్యతలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను. అల్లాహ్ దయతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని వై.వి.సాయి కిరణ్ ఆకాంక్షించారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి, ముఖ్యంగా మసీదుల పరిసరాల్లో శానిటేషన్ పనులు సమర్థంగా నిర్వహించి పరిశుభ్రతను కాపాడాలని ఆయన సూచించారు. అదేవిధంగా సెహరి సమయంలో మసీదులకు వెళ్లే ముస్లిం సోదరులకు వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రంజాన్ మాసం మొత్తం భక్తులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచెయాలని వై.వి.సాయి కిరణ్ అన్నారు.

## పార్టీ కార్యకర్తను పరామర్శించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 9**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన షేక్ ఖాదర్ భాష కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు కార్యకర్త ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు పార్టీ కార్యకర్తలు పార్టీకి బలం అని, వారి సంక్షేమం పట్ల పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలెడుకు బాలయ్య, సర్పంచ్ కడియం శేషగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీర నారాయణ, అలాగే శ్రీపతి అల్లూరయ్య, వినుకొండ చిన్న, మహేష్, శీలం క్రిష్ణ,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పరామర్శ లో పాల్గొన్నారు.

# ఆలయ నవమ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు పట్టణంలోనీ నాయిబ్రాహ్మణ కాలనీ లో శ్రీ గణపతి త్యాగరాజ సమేత అభయ రామస్వామి దేవాలయం లో నవమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సుఖశాంతి, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ వార్షికోత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఆధ్యాత్మిక పండుగలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు, భక్తులు,నాయిబ్రాహ్మన పెద్దలు , కమిటీ సభ్యులు మరియు యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

రాచర్ల మండలం చోళ్ళవీడు గ్రామంలో నిర్వహించిన మస్తాన్ దర్గా ఉరుసు మహోత్సవం భక్తిశ్రద్ధల తో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గౌ శ్రీ ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని దర్గాను సందర్శించి ప్రత్యేక దువా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మతసామరస్యం ,సౌభ్రాతృత్వం మన సమాజానికి బలం అని పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజల శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్థులు క్రిష్ణ కిశోర్ ని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఉప్పుమాగులూరులో ఉచిత సైకిళ్ల పంపిణీ

**హాజరుకానున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్**

**అద్దంకి(ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 19**



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ (బుజ్జి) శుక్రవారం అద్దంకి నియోజకవర్గం, బల్లికురవ మండలంలో పర్యటించనున్నారు. మండల పరిధిలోని ఉప్పుమాగులూరు గ్రామంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారని మంత్రి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి వారి ప్రయాణ సౌకర్యార్థం ఉప్పుమాగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో చదువుతున్న విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ఉచితంగా ఈ సైకిళ్లను అందజేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. మంత్రి రాక సందర్భంగా అధికారులు, స్థానిక నాయకులు ఉప్పుమాగులూరులో ఇప్పటికే తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు.

# చత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ పోటీలలో వరుస విజేతలుగా నిలిచిన ఎస్ బి ఎన్ ఆర్ ఎమ్ హైస్కూల్ విద్యార్థులు

**విజేతలను అభినందించిన చత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ నిర్వహకులు, ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల యాజమాన్యం.**

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

చత్రపతి శివాజీ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలం ఛత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలలో కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ విద్యార్థులు వరుస విజేతలుగా నిలిచారు .ఛత్రపతి శివాజీ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని చత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం 7,8,9 తరగతుల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహించారు .ఆ టెస్ట్ లో పాల్గొనేందుకు మండలంలోని పలు పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కాగా ఎస్బిఎన్ ఆర్ఎం హై స్కూల్ విద్యార్థులు 1వ బహుమతి , 3వ బహుమతి, 4వ బహుమతికి ఎంపికయ్యారు. ఆ మేరకు టాలెంట్ నిర్వాహకులు ఎఫ్ బి ఓ లక్ష్మీనారాయణ తదితరులు మొదటి బహుమతిగా 2016 రూపాయలు, మూడో బహుమతిగా 1016 రూపాయలు, నాలుగవ బహుమతిగా 516 రూపాయలు విజేతలకు అందించి అభినందించారు. కాగా, చత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ పోటీలలో వరుస విజేతలుగా నిలిచి బహుమతులు అందుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించిన విద్యార్థులను ఎస్బిఎన్ఆర్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ బందుగుల నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు బందుగుల



వెంకటసుబ్బారెడ్డి, ఎస్ ఎల్ వి సొసైటీ వైస్ చైర్మన్ బందుగుల వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ వై రేవతి తదితర ఉపాధ్యాయులు అభినందించారు. కాగా ఛత్రపతి




శివాజీ జయంతో త్సవాన్ని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో కేక్ కట్ చేసి ముసలామ్ చత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ, ఆనందోత్సవాలు పంచుకున్నారు.

# హజ్ యాత్రకు రూ.లక్ష కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీని అమలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో



హజ్ యాత్రకు ఒక్కొక్కరికి రూ.లక్ష రూపాయలు కేటాయించిన నేపథ్యంలో టిడిపి సీనియర్ నాయకులు షేక్ నాయబ్ రసూల్ (బడే), మహారాష్ట్ర చంద్రపూర్, ఆర్.కె. వలి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ హజ్ యాత్రికులకు ఆర్థిక భారం తగ్గించేలా తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమానత్వ దృక్పథంతో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు హజ్ యాత్ర ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన ధార్మిక కార్యక్రమమని, ఆ యాత్రలో పాల్గొనే భక్తులకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అనేక మంది యాత్రికులు ప్రయోజనం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవంతిక వైద్యానికి 28,000 ఆర్థిక సహాయం అందజేత

**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 19**

గుడ్లూరుకు చెందిన అవంతిక అభ్యుదయ పాఠశాలలో లో 7 వ తరగతి చదువుతున్నది. వీరి తల్లి తండ్రులు దినసరి కూలి చేసుకొనేవారు.14 వ తేదీ ఎంతో ఉత్సాహంగా వారి పాఠశాల లో జరుగుతున్న వార్షికోత్సవానికి వస్తూ దురదృష్టవశాత్తు మోటార్ సైకిల్ ప్రమాదం జరిగింది.ఆ పాపకు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో వెంటిలేటర్ పై కృత్రిమ శ్వాస తీసుకొంటూ ఒంగోలు ఓ ప్రైవేటు ఆసుపత్రి నందు చికిత్స తీసుకుంటుంది.ఆ పాప తల్లి కూడా గాయలతో ఒంగోల్ రిమ్స్ హాస్పిటల్ లో మతి స్థిమితం కోల్పోయి ఉంది. ఈ పాప తండ్రికి వైద్యఖర్చుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో.ఆ పాప ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం కావాలని గుడ్లూరు కి చెందిన ఎయిర్టెల్ చిన్న ద్వారా మన సొసైటీ దృష్టికి తీసుకువచ్చారు. సొసైటీ సభ్యులు, మిత్రులు మంచిమనసు తో మానవతా దృక్పథంతో 28,000ఆర్థిక సహాయం అందించారు. గురువారం ఆ పాప తండ్రి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ద్వారా 28,000 చెక్కును వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర



సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ ఇంతక ముందు కూడా ఎంతో మంది పేదల వైద్యానికి సహాయం అందించిన సొసైటీ సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ పబ్బిశెట్టి వెంకట సురేష్ (జే ఎం )షేర్స్ ఆఫీస్),ఈ.సి.మెంబర్ ఇన్నమూరి శ్రీనివాసులు, ఎయిర్టెల్ చిన్న,ఇన్నమూరి సుధాకర్ రావు, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై వేధింపులను నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం

**- పాల్గొన్న జర్నలిస్ట్ సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు**



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 19**

జర్నలిస్ట్ సభ్యులు ఐకమత్యంగా ఉండడం వల్ల ఎంతటి సమస్య అయినా సులువుగా పరిష్కరించుకోవచ్చు అని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం లీగల్ అడ్వైజర్ నూక తోటి రవికుమార్ అన్నారు. జిల్లా కన్వీనర్ బొడ్డు శ్రీనివాసరావు అధ్యక్షతన ఒంగోలులోని స్థానిక అంబేద్కర్ భవన్ ఆవరణంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బొడ్డు శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రిడేషన్ కమిటీ లో మాస.. వార.. పక్ష పత్రికలకు అక్రిడేషన్ మంజూరులో అన్యాయం జరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని కోరారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ డీజేఫ్ అనేది యూనియన్ అవుతుందా.. అన్న వాళ్లకు దీటుగా డీజెఫ్ యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఒంగోలు డివిజన్ కార్యవర్గం ను ఎన్నుకున్నారు.డివిజన్ అధ్యక్షుడిగా గద్దల శివాజీ, ఉపాధ్యక్షులుగా స్టాలిన్ బాబు, తెలుగతోటి భరత్, పాలపర్తి సతీష్ , బత్తిన యోనా, గాలి మూటి కిరణ్ కుమార్, ఎర్రజర్ల రమేష్, పైనం సురేంద్రబాబు, కార్యదర్శిగా కృష్ణ బాబు, సహాయ కార్యదర్శులుగా పి.జయ రావు, ట్రెజరర్ గా షేక్ నాసిర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి సురేష్ బాబు, మురళి, రమేష్ బాబు, రామకృష్ణ, సతీష్, డివి సుబ్బారావు, పునూరి నరేష్, సూరజ్, తదితర జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను పోలీసు వారి సూచనలను పాటిస్తూ వాహనాలు నడపాలి



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

వాహనదారులు రోడ్డు నిబంధనలను ,పోలీసు వారి సూచనలు సలహాలను పాటిస్తూ వాహనాలు నడపాలని కొమరోలు ఎస్సై నాగరాజు, వాహనదారులకు సూచనలు సలహాలు ఇస్తూ పలు హెచ్చరికలు చేశారు. గురువారం సాయంత్రం కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ , డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఆ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు .ఆ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, ఇద్దరుకు మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణించరాదని ఆయన తెలిపారు .ఆటోలు, ఫోర్ వీలర్స్ డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కారు డ్రైవర్ సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని, అలాగే ముందు సీట్లో కూర్చున్న వ్యక్తి కూడా సీట్ బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలను పాటిం చాలని, అలాగే పోలీసుల సూచనలు సలహాలను పాటించాలని ఆయన తెలిపారు అందుకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు .మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జైలు శిక్ష ,జరిమానా తప్పదని ఆయన హెచ్చరించారు ఆ కార్యక్రమంలో కొమరోలు ఏఎస్ఐ మునాఫ్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాజీ ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**- డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు**



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 19**

చత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్, హరణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కందుకూరు బజరంగి సర్కిల్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ మొగలల నుండి భారతీయులను కాపాడి, హిందూ సామ్రాజ్యాన్ని ఏర్పరచిన మహాదీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించడం ఎంతో సంతోషమని అన్నారు. శివాజీ ధీరత్వాన్ని, దేశం కోసం చేసిన ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మల్లికార్జున రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి బిజెపి ఇన్చార్జి ఘట్టమనేని హరిబాబు, మంచిరాజు మురళీమోహన్, ఇప్పగుంట మాధవరావు, కళ్యాణ్ మిత్రబృందం, చక్కా వెంకట కేశవరావు, ఇస్కాల మధు, నారాయణం రాధాకృష్ణమాచార్యులు, గుర్రం చిన్న అల్లూరయ్య, రవ్వా శ్రీనివాసులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# 24న సైక్లింగ్ జిల్లా స్థాయి పోటీలు

**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ మంగళవారం ఉదయం 9.00 గంటలకు సైక్లింగ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ( డిఎస్డీఓ) జి. రాజరాజేశ్వరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోటీలు ఒంగోలులోని డా. పి. ఆనంద్ మినీ స్టేడియం లో జరుగనున్నాయని, ఈ పోటీలలో 18 సంవత్సరాలు పైబడిన వారు నుండి మాస్టర్స్ విభాగం వరకు క్రీడాకారులు పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ముందస్తుగా క్రీడా యాప్లో నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న వారికే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలు ఈ నెల 28 నుండి మార్చి 01 వరకు ఎన్.టి.ఆర్. జిల్లా లో నిర్వహించనున్నట్లు డిఎస్డీఓ రాజరాజేశ్వరి తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9121106840 నంబర్కు సంప్రదించాలని ఆమె సూచించారు.

# మేదరమెట్ల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి

## పాఠశాల విద్యా ప్రమాణాల పై డీఈవో ప్రశంసలు





**అద్దంకి(ఆర్సి ఇన్చార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 19**

ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సింగ్. శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో విద్యా విషయాల పై ముఖాముఖి చర్చించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్న ఆయన, విద్యార్థుల కోరిక మేరకు ప్రతిరోజూ ఒక గంట సమయాన్ని ఆటలకు కేటాయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల వాతావరణం, విద్యా ప్రమాణాలు బాగున్నాయని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. మేదరమెట్ల హైస్కూల్ మరోసారి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న విద్యాంజలి -2.0 శిక్షణా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి (చీరాల డివిజన్) డి. గంగాధరరావు, కొరిశపాడు మండల విద్యాశాఖాధికారులు పున్నయ్య, వీర రాఘవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. అంజనీదేవి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు



**ఉలవపాడు పెన్ పవర్, ఫిబ్రవరి 19**

ఉలవపాడు లో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు చత్రపతి శివాజీ ఈ దేశానికి హిందూ సమాజానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. తక్కువ మంది సైన్యంతో ఎదుటివారు ఎంతమంది ఉన్నప్పటికీ వారిని ఏ విధంగా ఎదుర్కోవాలో గేరిల్లా యుద్ధం ద్వారా శత్రువును ఏ విధంగా ఎదుర్కోవాలో ఈ దేశానికి ఒక చారిత్రాత్మకమైన నూతన వరవడికిను సృష్టించిన వ్యక్తి చత్రపతి శివాజీ తన తల్లి విజయబాయి అడుగుజాడల్లో నడిచి ఈ దేశానికి మార్గదర్శకంగా మరాఠాయోధుడిగా యువతకు పూర్తిగా ఇప్పటికీ చిరస్థాయిలో నిలిచిపోయిన వ్యక్తి అని యలమూరి రాఘవరెడ్డి కొనియాడారు. అటువంటి వీరుల చరిత్ర ఎప్పటికీ మర్చిపోకుండా నేటి యువత చత్రపతి శివాజీ ఆసియాలను కొనసాగించాలని చత్రపతి శివాజీ చరిత్రను ఒక ప్రేరణగా నేటి యువత తీసుకోవాలని రాచగల్ల నాగచంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి శ్రీధర్, పి సుబ్బారావు, ఆడేలా ఎలమందయ్య, అమృతలూరి సత్యం, డాక్టర్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈతకి వెళ్లి బీటెక్ విద్యార్థి మృతి



**పొన్నలూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

మండలంలోని మంగపతి వారిపాలెం గ్రామానికి చెందిన మల్లె బోయిన శ్రీ చరణ్ గురువారం ఈతకు వెళ్లి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. అయితే ఇటీవల మహాశివరాత్రి సందర్భంగా ఇంటికి వచ్చాడు. గురువారం సాయంత్రం మళ్లీ కళాశాలకు వెళ్లటానికి సిద్ధపడిన శ్రీ చరణ్ గ్రామ శ్రీవారిలోని పొలం దగ్గర ఉన్న తన తండ్రి రామారావు చెప్పి వస్తానని పొలం దగ్గరకు వెళ్ళాడు. తండ్రితో మాట్లాడిన శ్రీ చరణ్ బయటికి వెళ్లి మళ్లీ వస్తానని చెప్పి పక్కనే ఉన్న గౌరిసెల వాగు దగ్గరికి వెళ్ళాడు. దీంతో వాగులో నీటి నిల్వలు కోసం రైతులు తీసిన పెద్ద గుంతలో నీళ్లు ఉండటంతో ఈత కోసం వాగులోని గుంతలోకి దిగాడు. ఈ క్రమంలో మళ్లీ వస్తానని చెప్పి వాగు దగ్గరికి వెళ్ళిన కొడుకు సమయమైన రాకపోవటంతో తండ్రి రామారావు వెతుక్కుంటూ వాగు దగ్గరికి వచ్చాడు. శ్రీ చరణ్ బట్టలు గుంత దగ్గర కనిపించడంతో అనుమానం వచ్చి గ్రామస్తులను పిలిచాడు. దీంతో గ్రామస్తులు వచ్చి గుంతలో వెతకగా శ్రీ చరణ్ మృతదేహం లభ్యమయ్యింది. కళాశాలకు వెళ్లవలసిన కొడుకు ఈత రూపంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. శ్రీ చరణ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ప్రతి కార్యకర్త మై టిడిపి యాప్ ను వినియోగించుసుకోవాలి -బొబ్బూరి రమేష్






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం టిడిపి కార్యాలయంలో గురువారం మై టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మై టిడిపి యాప్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ వైఫల్యాలపై సమాచారం, ప్రజా సమస్యల నమోదు ప్రక్రియను సులభతరం చేయడంలో యాప్ దోహదపడుతుందని వివరించారు. ప్రతి కార్యకర్త తమ ఫోన్ లో మై టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సాంకేతికతను వినియోగించుకోవడం అవసరమని తెలిపారు. మై యాప్ గోడ పత్రికలను అవిష్కరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి యన్ సి చెన్నమ్మ మాలకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుల్ల మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, పట్టణ అధ్యక్షులు వెంకటాద్రి, దాసరి మల్లికార్జున, మాజీ ఐ టిడిపి అధ్యక్షుడు మాదినేని శ్రీనివాసులు, ఇండ్ల శ్రీనివాసులు, మండలంలోని 23 గ్రామ పంచాయతీల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి లు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదరాజుపాలెం సర్వేలను పరిశీలించిన ఎంపీడీవో బ్రహ్మయ్య





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ సర్వే కార్యక్రమాలను గురువారం ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న యుఎఫ్ఎస్ సర్వే, అక్షర ఆంధ్ర కార్యక్రమం, ఇంటి పన్ను వసూళ్ల పురోగతిని ఆయన సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రభుత్వం చేపట్టిన ప్రతి సర్వేను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా పూర్తి చేయాలని, వివరాలు సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అవగాహన కల్పించి వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఎస్ డబ్ల్యూపీఎస్ను పరిశీలించి అక్కడి నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు., ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు దర్శి ఆది నారాయణ, విఆర్ఓ మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు

**తొలి రోజే ఉపవాస దీక్షలు చేపట్టిన వందల మంది ముస్లిం సోదరులు, సోదరీమణులు చిన్నారులు.**

**ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా దీక్షాపరులతో నిండి కళకళలాడిన మసీదులు.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి .బుధవారం సాయంత్రం రంజాన్ నెల,నెల వంకను చూసిన ముస్లింలు గురువారం నుంచి ఉపవాస దీక్షలు చేపట్టారు. అలాగే బుధవారం రాత్రి నుంచి తరావే నవాజులు ప్రారంభమయ్యాయి. గురువారం సాయంత్రం మసీదులలో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమానికి వందలాదిమంది ఉపవాస దీక్షపరులు హాజరయ్యారు. కొమరోలు లోని పెద్ద మసీదు లో జరిగిన ఇఫ్తార్ కార్యక్రమానికి దాదాపు 150 మంది పెద్దలు, పిల్లలు హాజరై ఉపవాసాన్ని విరమించారు .ఇక మిగిలిన రెండు మసీదులలో కూడా అధిక సంఖ్యలో ఉపవాసా దీక్షాపరులు హాజరై ఇఫ్తార్లో పాల్గొన్నారు. ఇక మహిళలు, బాలికలు తమ ఇళ్లలోనే సిరీస్, ఇఫ్తార్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ,తరావే నమాజులకు, ఉదయం మధ్యాహ్నం ,సాయంత్రం జరిగే నమాజులకు వందలాదిమంది ముస్లిం సోదరులు పిల్లలు హాజరు కావడంతో మసీదులు భక్తులతో నిండి కలకలాడుతున్నాయి. మహిళలు తమ ఇళ్లలోనే నమాజులు చేసుకుంటున్నారు. 30 రోజులపాటు సాగే ఉపవాస దీక్షలలో పెద్దలు ,పిల్లలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గురువారం మొదటి రోజు ఉపవాసాల సందర్భంగా కొమరోలు లోని స్నేహ దయాగ్నిస్ కేంద్ర నిర్వాహకులు అమీర్ గృహంలో ఉపవాస దీక్ష పనులకు సహారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు పట్టణంలోని అధిక సంఖ్యలో పెద్దలు ,పిల్లలు ,మహిళలు పాల్గొని తొలి రోజు ఉపవాస దీక్షను చేపట్టారు.

# ధైర్యం, పట్టుదల, అలుపెరుగని పోరాటం శివాజీ నుండి నేర్చుకోవాలి.

**ఆర్య మరాఠా రాష్ట్ర ట్రెజరర్, గౌరవ అధ్యక్షులు జగదాబి మాలాద్రి**



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**

ఆరెమరాటి కమిటీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం సిఎస్.పురం రోడ్ లోని కోదండరామ స్వామి దేవస్థానం వద్ద చత్రపతి శివాజీ జ్యోతి పజ్జలన చిత్రపటానికి పూలమాల, పాలాభిషేకం చేసి శోభయాత్రను పామూరు గ్రామ అభివృద్ధి అధికారి అరవింద రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొండశెట్టి వెంకట రమణయ్య పాల్గొని జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. కనిగిరి రోడ్, నెల్లూరు రోడ్, అబ్దుల్ కలాం సెంటర్, విరువురు రోడ్ మీదుగా శోభాయాత్ర జరిగింది. అనంతరం భోజన వితరణ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య మరాఠా రాష్ట్ర ట్రెజరర్, గౌరవ అధ్యక్షులు జగదాబి మాలాద్రి, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో స్వరాజ్య స్థాపనకు ప్రతీకగా నిలిచి స్వధర్మాన్ని పాటిస్తూ పరమతసహనం కలిగిన మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య మరాఠీ సంఘం అధ్యక్షులు జాజం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అంబారం శ్రీనివాసులు, కార్యదర్శి ముజ్జే నరసయ్య, ట్రెజరర్ దయందే రామాంజనేయులు, జాజం నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాజం సుబ్బయ్య. బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, పామూరు పిరమిడ్ జానకేంద్రం.

# రైతులకు తీపి కబురు వచ్చే సీజన్ నాటికి పెండింగ్ విద్యుత్ కనెక్షన్ల మంజూరు?

## ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి- రవికుమార్ వెల్లడి



**అద్దంకి(ఆర్సి ఇన్చార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 19**

రాష్ట్రంలోని అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కొణతాల. రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 22,30,703 ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు డిస్కంల పరిధిలో కొత్తగా 1,02,538 కనెక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మరో 46 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు 2025--26 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.839.44 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. పీ.ఎం కుసుమ్ పథకం కింద ఇప్పటివరకు 2,61,481 కనెక్షన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

**సోలార్ ప్లాంట్లతో విద్యుత్ ఆదా..:** ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టుల అమలు ద్వారా విద్యుత్ కొనుగోళ్ల పై ప్రభుత్వానికి రూ.1059 కోట్లు ఆదా అవుతాయని మంత్రి తెలిపారు. 1035 మెగావాట్ల సామర్థ్యానికి టెండర్లు పిలిచామని, మే నెల నుంచి పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. 2028--30 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ ప్లాంట్లు పూర్తయితే రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని మంత్రి గొట్టిపాటి వివరించారు.

# స్టేట్ టు బూత్, ప్రతి సమాచారం, లీడర్ టు క్యాడర్" పోస్టర్ విడుదల

## ప్రతి ఒక్కరు మై టీడీపీ' యాప్ డౌన్లోడ్ చేసుకోండి -యారవ, బొల్లా, అమీర్, ఉప్పలపాటి

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరరూ మై టీడీపీ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రామా శ్రీనివాసులు, మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి అదేశాలమేరకు గురువారం స్థానిక నెల్లూరులో గల మండల తెలుగుదేశం పార్టీ మండల,గ్రామ నాయకులు, క్లస్టర్ ఇంఛార్జిస్, యూనిట్ ఇంఛార్జిస్, బూత్ కమిటీ ఇంఛార్జిస్, ఐ.టి.డి.పి నాయకులు, తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులకు కార్యాలయంలో మై టీడీపీ యాప్, స్టేట్ టు బూత్ గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. అనంతరం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదవ రామా శ్రీనివాసులు, మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, పామూరు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి "స్టేట్ టు బూత్, ప్రతి సమాచారం, లీడర్ టు క్యాడర్" పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో ప్రతి టీడీపీ కార్యకర్తకు ఉపయోగపడేలా ఈ యాప్ రూపొందించినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వ పథకాలు, పనులకు సంబంధించిన వివరాలు మొత్తం ఇందులోనే తెలుస్తాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి నుంచి బూత్ స్థాయి సమాచారం వరకూ ఇందులో అందుబాటులో



ఉంటుందన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి సంభందించిన తాజా వార్తలు, సమగ్ర సమాచారంతో "మై టీడీపీ" యాప్ మీ ముందుకు వచ్చిందన్నారు. పార్టీకి సంబంధించి ప్రతి అప్డేట్‌ను ఇందులో మీరు పొందవచ్చు. అలాగే మీకు సంబంధించిన గ్రీవెన్స్‌ను ఈ యాప్ ద్వారా తెలియజేయవచ్చని వారు తెలిపారు. పార్టీ కొరకు మీరు చేసే ప్రతి పని, సోషల్ మీడియా ద్వారా గ్రౌండ్ లెవెల్‌లో మీ యాక్టివిటీస్ అన్ని ఈ యాప్ ద్వారా అధిష్టానానికి తెలుస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క కార్యకర్త, తెలుగుదేశం పార్టీ మద్దతు దారులు అందరూ మై టీడీపీ యాప్‌ను డౌన్ లోడ్



చేసుకోవాలని వారు కోరారు. ప్రతి గ్రామ, మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో ఈ పోస్టర్లను ప్రదర్శించాలని వారు కోరారూ. కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంఛార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు ఈ యాప్ ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంప ఎస్సైని సన్మానించిన మండల వైసీపీ నేతలు



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 19:** మండలంలోని మంప నూతన ఎస్సై సీదరి శ్రీనివాస్ ని మండల వైసీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, మండల వైసీపీ ఉపాధ్యక్షులు నర్శి కృష్ణ , సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముసిలి నాయుడు, చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర, మండల కార్యదర్శి పెట్ల గాంధీ, పెసా సెక్రటరీ ఉల్లిరాంమూర్తి, బూదరాళ్ళ ఎంపిటిసి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంతో కాఫీ తోటలకు నష్టం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** రహదారి నిర్మాణంతో తమ కాఫీ తోటలు నష్టపోతున్నామని మండలంలోని మంగళపాలెం, గూనలంక గ్రామానికి చెందిన గిరిజనులు తెలిపారు. రహదారి పనులు చేపడుతున్న జెసీబీ వద్ద గురువారం నిరసన తెలిపారు. మంగళపాలెం గ్రామం నుంచి గూనలంకల గ్రామం వరకు రోడు నిర్మాణానికి తాము అడ్డు చెప్పడం లేదని అయితే అక్కడ కాఫీ తోటల మీదుగా రోడ్డు చేపడుతుండడంతో మొక్కలు నాశనం అవుతున్నాయని తెలిపారు. సంబంధిత కాఫీ రైతులకు కనీసం అడగకుండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు కాఫీ మొక్కలు పోయినందుకు నష్టం పరిహారం చెల్లించాలని కోరారు.

## నేడు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి19:**

ఈనెల 20 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్టు విద్యుత్ శాఖ పాడేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాలు మార్పు చేర్పుల కారణంగా కాకరపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కాకరపాడు, ఐటీడీఏ కాలనీ, సింగవరం, రాజేంద్రపాలెం, కొయ్యూరు, మరియు చింతవానిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ, పాడేరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , పి.వేణుగోపాల్ తెలియజేశారు. అనివార్యమైన ఈ అంతరాయాన్ని గుర్తించి విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఉన్నత లక్ష్యాలతో ఉద్యోగరంగంలో స్థిరపడాలి

## ప్రముఖ వైద్యులు సందీప్ కుమార్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 19**

వైద్య రంగానికి సంబంధించిన నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు చదువుతున్న విద్యార్థినులు అదృష్టవంతులని, సేవా చేసేందుకు అవకాశం ఉన్న విద్య అని, ఉన్నత లక్ష్యంతో ఉద్యోగరంగంలో స్థిరపడాలని ప్రముఖ వైద్యులు సందీప్ కుమార్ అన్నారు.గురువారం ఆదిత్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా విద్యార్థి,విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదరికంలో పుట్టి వృత్తి విద్యలలో రాణిస్తున్న మీరు అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు.తమ తమ జీవితాలలో స్థిరపడి మదర్ దేరిస్సా స్పూర్తితో సేవలు అందించి, తల్లి దండ్రులకు, కళాశాలకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలొ డైరెక్టర్ యస్ వి, రమేష్, ప్రిన్సిపాల్ చింతపల్లి శేషయనరెడ్డి,సిబ్బంది రాజు, శివ, నరేంద్ర పాల్గొన్నారు.



# నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో 120 బాలికలకు విద్యా కిట్ల పంపిణీ

ఘనంగా కృష్ణపురం కేజీబీవీలో కార్యక్రమం



**పద్మశాభం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** పద్మశాభం మండలం కృష్ణపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీ వీ)లో చదువుతున్న 6వ నుండి 8వ తరగతి వరకు ఉన్న 120 మంది బాలికలకు నాంది ఫౌండేషన్ సౌజన్యంతో విద్యా కిట్లు పంపిణీ చేశారు.ప్రతి విద్యార్థినికి బ్యాగ్, పుస్తకాలు, పెన్సిల్స్, టీ-షర్ట్, షూస్ మరియు ఇతర అవసరమైన విద్యాసామగ్రితో కూడిన కిట్‌ను అందజేశారు. ఈ కిట్లను మండల విద్యాధికా రులు రమణ, బాబులాల్ విద్యార్థినులకు అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల బాలికలకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించడంలో నాంది ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీ యమని తెలిపారు. ఈ కిట్లు విద్యార్థినుల చదువులో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ ప్రతినిధి ఝాన్సీ, ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్ లిల్లీ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభ రితంగా సాగింది.

# డిపిఓ వెంకటేశ్వరరావు సుడిగాలి పర్యటన



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 19**

ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు మండలంలోని మాచవరం గ్రామం నందు ఏర్పాటు చేసి ఉన్న చెత్త నుండి సంపద కేంద్రం పరిశీలించి గ్రీన్ అంబాసిడర్లకు సూచనలు చేశారు. గ్రామంలో పనికిరాని తడి చెత్త పొడి చెత్తను గృహాల నుంచి విడివిడిగా గ్రీన్ అంబాసిట్ల ద్వారా సేకరించి చెత్త నుండి సంపద కేంద్రం నకు తీసుకువచ్చి తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా చేసి తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారుచేసి గ్రామంలోని రైతులకు విక్రయించి తద్వారా గ్రామపంచాయతీకి నిధులు జమ చేయాలని పంచాయతీ డెవలప్మెంట్ అధికారి కి తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సైడ్ కాలువలు శుభ్రపరిచి ప్రజలు



జ్వరాలు రాకుండా బ్లీచింగ్ చెల్లించి ప్రతిరోజు నీటి సరఫరా త్రాగునీటి సరఫరా రాబోయే వేసవి కాలంలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రీన్ అంబాసిడర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలని అవసరమైన మేరకు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పింఛన్లు సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలియజేశారు. ఇంటి పన్నులు నీటి పన్నులు సకాలంలో చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రత్న కుమారి, ఉప మండల అధికారి పి ఓబులేష్ , స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మెడబలిమీ రమణయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దొడ్డికొండ యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు పాడి కృష్ణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామ యువతకు చింతపల్లి మండలం ఎర్రబొమ్మలు పంచాయతీ ఎర్నాపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు పాడి కృష్ణ స్వచ్ఛందంగా వాలీబాల్ కిట్ అందజేశారు.గ్రామానికి చెందిన పాత్రికేయుడు, పేసా కమిటీ కార్యదర్శి మాదిరి చంటిబాబు విజ్ఞప్తి మేరకు యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కిట్ పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ యువకులు క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని పాడి కృష్ణ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పూసర్ల భాగ్య, గ్రామస్తులు పనసల చిట్టిబాబు (విలేఖరి), వసుపరి బాబా కిరణ్ (న్యాయవాది), గ్రామ యువత సాగిన రాజేష్, సాగిన మధు, రాము, సాగిన బాలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువత పాడి కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీకేవీధి కానిస్టేబుల్‌కు ఉత్తమ అవార్డు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధికి చెందిన కానిస్టేబుల్ ధనుంజయకు ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు లభించింది. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. జీకేవీధి పోలీస్ స్టేషన్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న ధనుంజయను 2025 సంవత్సరానికి ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా ఎంపిక చేశారు. విధుల్లో క్రమశిక్షణ, సమర్థతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా సేవలు అందిస్తున్నందుకు ఆయనను అధికారులు అభినందించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్ అవార్డును అందజేసి, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జీకేవీధి పోలీసు అధికారులు ధనుంజయను అభినందించారు.

## రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు రింతాడ పాఠశాల విద్యార్థి ఎంపిక




**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** రాష్ట్రస్థాయిలో జరగనున్న చదరంగం పోటీలకు గూడెం కొత్త వీధి మండలం రింతాడ ఎంపీయుపి పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థి ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీ ప్రసాద్ గురువారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. స్థానిక పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రసన్నకుమార్ అనే విద్యార్థి ఇటీవల పాడేరులో జరిగిన అండర్ 13 చదరంగం పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. తిరుపతిలో జరగనున్న రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి అద్భుత ప్రదర్శనకు ప్రత్యేక శిక్షణ అందించిన పాఠశాల పీడీ పసుపులేటి జ్ఞానేశ్వరరావును ప్రధాన ఉపాధ్యాయులతో పాటు సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com